25 మంది ఎమ్మెల్యేలలో అసంతృప్తి

- రేవంత్ సర్కార్‌ను కూల్చేది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే
- రాహుల్‌గాంధీ పర్యటనను ఆపింది ముఖ్యమంత్రి రేవంతే
- మాజీ మంత్రి ఎర్రబెల్లి విమర్శలు

తొర్రూరు, ఫిబ్రవరి 13: రాష్ట్ర సర్కార్‌పై 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, వారంతా కాంగ్రెస్ సర్కార్‌ను కూలగొట్టడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు శ్రీనివాస గార్డెన్స్‌లో గురువారం బీఆర్‌ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ పాలనలో అట్టర్‌ఫ్లాప్ అయిందని విమర్శించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటనను సీఎం రేవంత్‌రెడ్డే అడ్డుకున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి దళారీలా పని చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో ముగ్గురు సీఎంలు ఉన్నారని, ఒకరు పొంగులేటి, మరొకరు కోమటిరెడ్డి, మరొకరు భట్టి అని విమర్శించారు. ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలను వాయిదా వేశారని తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, నాయకులు పొనుగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూదీ లేదు.. దూదీ లేదు

> మొదటిపేజీ తరువాయి...

దవాఖానల్లో ఎందుకు ఓపీ పడిపోయింది?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. పల్లె, బస్తీ దవాఖానలు ప్రారంభించి ప్రజల సుస్తీని బీఆర్‌ఎస్ ప్రభుత్వం పోగొడితే, వాటికి సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన దవాఖానలు కాంగ్రెస్ ప్రభుత్వంలో దిక్కుమొక్కు లేక మూతబడటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రేటర్ సహా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం 500 బస్తీ దవాఖానలతో పాటు గ్రామాల్లో పల్లె దవాఖానలు ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. 15వ ఆర్థిక సంఘం ప్రశంసలను సైతం మన బస్తీ దవాఖానలు అందుకున్నాయని పేర్కొన్నారు.

14 నెలలైనా వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష ఏదీ?

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా వైద్యారోగ్య శాఖ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం, వైద్యాధికారుల అలసత్వం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు ఆరోపించారు. పేదలు ప్రైవేటు దవాఖానలకు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు వెళ్లి జేబులు గుల్ల చేసుకోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. బస్తీ దవాఖానల్లో వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. కొన్నిచోట్ల వారానికి ఒకసారే వైద్యుడు వస్తుండటంతో ఓపీ గణనీయంగా పడిపోయిందని పేర్కొన్నారు. ఆదివారం బస్తీ దవాఖానలు సేవలు అందించాల్సి ఉన్నా వైద్య సిబ్బంది రాక దవాఖానలు తాళం వేసి ఉంటున్నాయని విమర్శించారు. టీ-డయాగ్నోస్టిక్ ద్వారా బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు టెస్టులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. బస్తీ దవాఖానల్లో మందులు కొరత వేధిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, బీపీ, డయాబెటిస్, థైరాయిడ్ మందులు సరఫరా కావటం లేదని ఆరోపించారు. సమస్యల వలయంలో బస్తీ దవాఖానలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ కొట్టుమిట్టాడుతుంటే, ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి ఇప్పటికైనా పల్లె, బస్తీ దవాఖాన, డయాగ్నోస్టిక్స్ సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలకు వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, ప్రధానకార్యదర్శి కుతాడి రవికుమార్, ఉపాధ్యక్షుడు నాగులు తదితరులు

> ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలందించాల్సిన బస్తీ దవాఖానలు మధ్యాహ్నం వరకే మూతబడుతున్నాయి. వైద్యులు సమయానికి రాకపోవడంతో బస్తీ దవాఖానకు వచ్చే రోగులు తిరిగి వెళ్లిపోతున్నారు.
> – హరీశ్‌రావు

ఆదివాసీ ఎరుకలను ఆదుకున్నాం

- నాడు ఎరుకల ఎంపవర్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి రూ.60 కోట్లు కేటాయించాం
- క్యాలెండర్ ఆవిష్కరణలో హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆదివాసీ ఎరుకలను ఆదుకున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ క్యాలెండర్-2025ను గురువారం హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల సామాజిక వర్గానికి ఏకలవ్య ఎరుకల ఆత్మగౌరవ భవనం నిర్మించామని, పందుల పెంపకం దారుల కోసం ప్రత్యేకంగా ఎరుకల ఎంపవర్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి రూ.60 కోట్ల నిధులు కేటాయించినట్టు చెప్పారు. ఎరుకల కులదేవత పిలాయిపల్లి ఎరుకల నాంచారమ్మ జాతరకు ఏటా రూ.5 లక్షలు నిధులు కేటాయించినట్టు గుర్తుచేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు బీఆర్‌ఎస్ పార్టీ తరఫున తమ కులస్థులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, కోశాధికారి వనం రమేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేమ్మసరం నాగులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మొగులయ్య, ఎల్బీనగర్ అధ్యక్షుడు ఉండ్రాతి రవి, మహబూబాద్ జిల్లా కన్వీనర్ మాదగాని నరేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు గురుకుల ఉద్యోగులకు వేతనాలు విడుదల

నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి13 (నమస్తే తెలంగాణ): ఎట్టకేలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీలోని ఉద్యోగులకు వేతనాలను చెల్లించారు. సొసైటీ పరిధిలోని అన్ని విభాగాల్లో కలిపి మొత్తంగా 7వేల మందికిపైగా టీచింగ్, నాన్‌టీచింగ్ విధులను నిర్వర్తిస్తున్నారు. అందులో ఇప్పటి వరకు కేవలం 3వేల మందికి మాత్రమే వేతనాలను తొలుత చెల్లించారు. దాదాపు 4వేల మందికి ఇప్పటి వరకు వేతనాలను చెల్లించలేదు. ఇదే విషయమై ఇటీవల 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ క్రమంలో సొసైటీ ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగులందరి వేతనాలను గురువారం విడుదల చేశారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం ఇకనైనా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, అందరికి చెల్లించిన విధంగానే 1వ తేదీనే క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.

రేడియో ప్రాముఖ్యతను పెంపొందించాలి

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్‌వీ చంద్రవదన్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): డిజిటల్ మీడియా, కృత్రిమ మేధస్సు (ఏఐ) పెరుగుదల కారణంగా రేడియో ప్రాముఖ్యత తగ్గుతున్నదని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్‌వీ చంద్రవదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రేడియో ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీఆర్సీఐ), హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రవదన్ మాట్లాడుతూ.. రేడియో వినోదం, సమాచారం, విద్య అందించే విశ్వసనీయ మాధ్యమంగా సమాజంలో ప్రాధాన్యత పొందిందన్నారు. గీతాలు, గేయాలు, కథలు, సీరియల్స్, వార్తలు, వాతావరణ సమాచారం వంటి అనేక అంశాలను ప్రజలకు చేరువ చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వినోద్ పవరాల, ఆకాశవాణి హైదరాబాద్ అధిపతి రమేశ్ సుంకసరి, రవీంద్రన్, మైఖేల్ ఫ్రెడ్రిక్, టీవీఎస్ నారాయణ, షకీల్ అహ్మద్, ఆనీజా, ఫిలిప్, రోబిన్, జేకబ్ రాస్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ ప్రమాదాల్లో 7వ స్థానంలో తెలంగాణ

2023-24లో 13,497 అగ్నిప్రమాదాలు

స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ ఇండియా రిపోర్ట్‌లో వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని అడవులు కార్చిచ్చులతో సతమతమవుతున్నాయి. ఏటా అగ్నిప్రమాదాలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలోని అడవుల్లో 2023-24లో 13,497 ప్రమాదాలు జరిగి, 3,983.28 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం దగ్ధమైనట్టు స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ ఇండియా రిపోర్ట్ వెల్లడించింది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అత్యధిక అగ్నిప్రమాదాలు జరిగాయని, తెలంగాణ 7వ స్థానంలో నిలిచిందని పేర్కొంది. ప్రమాదాలతో వృక్ష సంపద, వన్యప్రాణులకు హాని కలుగుతున్నదని అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అడవికి ఆనుకొని ఉన్న గ్రామాల్లో సంరక్షణ చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. 'అడవికి నిప్పు..మానవాళి మనుగడకు ముప్పు' అనే నినాదంతో ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు.

'సెక్షన్-3'పై విచారణ 27కు వాయిదా

ఏపీ విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి13 (నమస్తే తెలంగాణ): కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ట్రిబ్యునల్‌కు కేంద్రం జారీచేసిన సెక్షన్-3 టీవోఆర్‌ను రద్దు చేయాలని ఏపీ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు 27వ తేదీకి వాయిదా వేసింది. అంతర్రాష్ట్ర నదీజలాల చట్టం 1956లోని సెక్షన్-3 ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణాజలాల పునఃపంపిణీ చేపట్టాలంటూ బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం జారీచేసిన ఆదేశాలను ఏపీ సుప్రీంకోర్టులో సవాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాదనలు వినిపించేందుకు గడువు కావాలని ఏపీ విజ్ఞప్తి చేయగా సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. అదేవిధంగా 25వ తేదీ కల్లా వాదనలపై షార్ట్ నోట్స్ సమర్పించాలని ఆదేశించింది. ఈ విచారణకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, సీనియర్ న్యాయవాదులు వైద్యనాథన్, గోపాల్‌శంకర్ నారాయణ, అంతర్రాష్ట్ర నీటి వనరుల విభాగం అధికారులు ఈఎన్సీ విజయభాస్కర్‌రెడ్డి, సల్లా విజయ్‌కుమార్, వెంకటనారాయణ, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్. చిత్రంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి

మేడిగడ్డకు మరమ్మతులు చేపట్టాలి

- డ్యాం సేఫ్టీ అథారిటీ ప్రభుత్వానికి సూచనలు మాత్రమే చేస్తుంది
- బాగు చేసే బాధ్యత సర్కారుదే
- సీఎం రేవంత్‌రెడ్డి 16 నెలల సమయం వృథా చేసిండు
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శలు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 13: వేసవి సమీపిస్తున్నందున మేడిగడ్డ బరాజ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. మేడిగడ్డ బరాజ్‌లో ఒక బ్లాక్ కుంగిన విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. మరమ్మతులు చేయకుండా ఇప్పటికే 16 నెలల సమయాన్ని వృథా చేశాడని విమర్శించారు. డ్యాం సేఫ్టీ అథారిటీ పేరు చెప్పి సమయం వృథా చేశారని, రైతులకు సాగు నీరందించకపోతే సహించేదిలేదని హెచ్చరించారు. గురువారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి నదీ జలాల వినియోగానికి ఎత్తిపోతల ద్వారా తప్పితే ప్రత్యామ్నాయ మార్గం లేదని అన్నారు. యాసంగి పంట వేసిన రైతులు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతల ద్వారా, గ్రావెటీ కెనాల్ ద్వారా తెచ్చిన నీటితో యావత్ ఉత్తర తెలంగాణ జిల్లాలకు కేసీఆర్ సాగు నీరందించిన విషయాన్ని గుర్తుచేశారు. దిగువ నుంచి ఎగువకు ఎత్తిపోసిన నీటిని సిరిసిల్లలోని ఎస్సారార్ రిజర్వాయర్ (మిడ్ మానేరు) నుంచి ఎత్తిపోతల ద్వారా రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల నుంచి పూర్వపు మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాలకు నీరు అందించినట్టు చెప్పారు. మేడిగడ్డ బరాజ్‌లో ఒక బ్లాక్ కుంగితే రాజకీయం చేసిన రేవంత్‌రెడ్డి, అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ నిర్మాణ పనులు ఎందుకు చేపట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది రైతులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల్లో పర్యటించిన సందర్భంలో రైతులు సాగు నీటి కోసం గగ్గోలు పెట్టారని,, ఎండిన పంటలు చూసి కంటతడి పెట్టుకున్నారని తెలిపారు. నీళ్లులేని పరిస్థితుల్లో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో రైతులతో మాట్లాడిన సమయంలో వారు పంటపై పెట్టుబడి పెట్టేందుకు సందిగ్ధంలో ఉన్నారని పేర్కొన్నారు. ఎత్తిపోతల ద్వారా అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి ప్రాజెక్టులను నింపి మార్చి, ఏప్రిల్‌లోపు రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చీకట్లు

- కేసీఆర్ మౌనం... చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి తెలుసు
- దమ్ముంటే కడియం శ్రీహరి పదవికి రాజీనామా చేయాలి
- శాసనమండలిలో విపక్షనేత సిరికొండ మధుసూదనాచారి
- కులగణన రీసర్వే ఘనత బీఆర్‌ఎస్‌దే: వినయ్‌భాస్కర్

హనుమకొండలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతున్న సిరికొండ మధుసూధనాచారి, చిత్రంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, ఫిబ్రవరి 13 : అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని చిత్తశుద్ధితో పాలించడం లేదని శాసన మండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. గురువారం ఆయన హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాస్కో.. కేసీఆర్ మౌనం మాజీ సీఎంలు వైఎస్సార్, చంద్రబాబుకు తెలుసని అన్నారు. రేవంత్ పాలనను గమనిస్తున్న కేసీఆర్ మౌనం వీడి త్వరలోనే ప్రజల్లోకి రాబోతున్నట్టు స్పష్టం చేశారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. బీసీల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసింది బీఆర్‌ఎస్ సర్కారు అని తెలిపారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని మండిపడ్డారు. బ్రిటిష్ కాలంలోనే కులగణన, బీసీ గణన చేశారని, 75-80 ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రెండో శ్రేణి ప్రజలుగానే చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల లిస్టులో 3.35 కోట్లు, మరో లక్ష మంది ఓటు హక్కులేని వారు కలుపుకొని 4.35 కోట్లకు పైగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీలను 3.75 కోట్లుగా మాత్రమే చూపిందని దుయ్యబట్టారు. లెక్కలు తప్పుగా చూపడంతో బీసీలకు కేంద్రం ఇచ్చే సంక్షేమ పథకాల్లో కోత పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. బీసీల అభ్యున్నతి, రాజకీయ ప్రాతినిధ్యంపై తనతోపాటు దాస్యం వినయ్‌భాస్కర్, మరికొందరం కలిసి తమిళనాడు వెళ్లి అక్కడి విధానాన్ని అధ్యయనం చేసినట్టు తెలిపారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఫిర్యాదుతో అక్కడి స్టాలిన్ ప్రభుత్వం తమకు సహకరించలేదని అన్నారు. అయినా అక్కడే రెండు రోజులు ఉండి పెరియార్ రామస్వామి ఆఫీసులో సమాచారం సేకరించినట్టు తెలిపారు. అక్కడి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో 62 శాతం బీసీలకు కేటాయిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ధాటికి సీఎం రేవంత్‌రెడ్డి చిగురుటాకులా వణికిపోవడం ఖాయమని హెచ్చరించారు. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్‌ఎస్ పోరాటంతోనే రీసర్వే

బీఆర్‌ఎస్ పోరాటంతోనే ప్రభుత్వం బీసీ కుల గణన రీ సర్వేకు అంగీకరించిందని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీ కుల గణన చేసి 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్‌గాంధీ చట్టబద్ధత లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిది క్విడ్‌ప్రోకో పాలసీ!

- సర్కారును నడిపేది మీరా? లిక్కర్ కంపెనీలా?
- లిక్కర్‌లాబీకి తలొగ్గే బీర్ల ధరలు పెంచారా?
- కార్పొరేట్ల మేలు కోసమే ప్రజలపై భారం
- బీర్ల ధరల పెంపును ఉపసంహరించుకోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నేత దాసోజు లేఖ



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తేతెలంగాణ): లిక్కర్ కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గి, వారికి అనుకూలంగా బీర్ల ధరలు పెంచిన సీఎం రేవంత్‌రెడ్డిది క్విడ్‌ప్రోకో పాలసీ అని బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఘాటుగా విమర్శించారు. నాడు లిక్కర్ కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గేదేలేదని చెప్పి, ఇప్పుడు వారికి అనుకూలంగా ఎందుకు ధరలు పెంచారని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. 'లిక్కర్ కంపెనీలు 33 శాతం బీర్ల ధరలు పెంచమంటున్నయ్.. ఇందుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకొనేది లేదని బీరాలు పలికిన మీరు.. ఇప్పుడు బీర్ల ధరను ఎందుకు పెంచారు? లిక్కర్ లాబీకి తలొగ్గే నిర్ణయం తీసుకున్నారా?' అంటూ లేఖలో శ్రవణ్ ప్రశ్నించారు. అసలు సర్కారును నడుపుతున్నది మీరా? లిక్కర్ కంపెనీలా? అని నిలదీశారు. కొందరు కార్పొరేట్ల మేలు కోసమే బీర్ల ధరలను 15 శాతం పెంచి పేదలపై భారం వేయడం తగదని ఆక్షేపించారు. 'ఎన్నికల ముందు మీ మాటలు నమ్మి ఓటేసిన వారికి ద్రోహం చేయడం ఎంతవరకు సమంజసం' అని ప్రశ్నించారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించిన తీరు చూస్తుంటే ఈ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ట్యాక్స్ (ఆర్‌ఆర్) అమలవుతున్నదనే విషయం తెలిసిపోతున్నదని ధ్వజమెత్తారు. ఎన్నికల హామీల అమలును విస్మరించి ప్రజలను దోచుకోవడమే పనిగా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నదని ఆక్షేపించారు. వెంటనే పెంచిన బీర్ల ధరలను ఉపసంహరించుకోవాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు.

ఫిబ్రవరిలోనే మార్చి ఎండలు

గరిష్ఠంగా 37.7 డిగ్రీలుగా నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. మార్చిలో నమోదయ్యే అధిక ఉష్ణోగ్రతలు ఫిబ్రవరిలోనే నమోదవుతున్నాయి. వారం క్రితం వరకు చలితో వణికిన జనం ఇప్పుడు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37 డిగ్రీలకు పైగా నమోదవుతుంటే కనిష్ఠంగా 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఫిబ్రవరిలోనే పరిస్థితి ఇలా ఉంటే మే నెల నాటికి పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందోనని జనం ఆందోళన చెందుతున్నారు. దక్షిణ, ఆగ్నేయ ప్రాంతాల నుంచి వీస్తున్న గాలుల వల్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రానున్న 5 రోజులు కూడా ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వాడకం పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు చెప్పారు.

గురువారం నమోదైన గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు

జిల్లా	ఉష్ణోగ్రత (డిగ్రీలలో)
సిద్దిపేట	37.7
భద్రాద్రి-కొత్తగూడెం	37.6
జగిత్యాల	37.6
ములుగు	37.6
నాగర్‌కర్నూల్	37.6
నిజామాబాద్	37.6
రంగారెడ్డి	37.6
వనపర్తి	37.6
ఆదిలాబాద్	37.5
జోగులాంబ గద్వాల	37.5
కామారెడ్డి	37.5
నిర్మల్	37.5



International Institute for Population Sciences
(Deemed-to-be-University)
Govandi Station Road, Deonar, Mumbai – 400 088.

Walk-in Interview – Mapper, Lister, Field Investigator and Field Supervisor

Applications are invited for Walk-in Interview for **Mappers (male – 4nos) and Listers (female – 4nos), Field Investigator (female - 8nos) and Field Supervisor (2nos)** in SAHELI Project. Interviews will be conducted during 17-18 February in **TGIRD, Hyderabad**. For essential qualification, salary and venue details, please visit https://www.iipsindia.ac.in or contact **SAHELI@iipsindia.ac.in**.
NO TA/DA will be paid for attending the interview

Assistant Registrar (Admin)
IIPS, Mumbai

NCL INDUSTRIES LTD
NCL GROUP
AN ISO 9001 : 2015 COMPANY
7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026
CIN: L33130TG1979PLC002521 www.nclind.com

EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER 2024

(₹ In Lakhs)

PARTICULARS	STANDALONE						CONSOLIDATED					
	Quarter ended 31.12.2024	Quarter ended 30.09.2024	Quarter ended 31.12.2023	Nine Months ended 31.12.2024	Nine Months ended 31.12.2023	Year ended 31.03.2024	Quarter ended 31.12.2024	Quarter ended 30.09.2024	Quarter ended 31.12.2023	Nine Months ended 31.12.2024	Nine Months ended 31.12.2023	Year ended 31.03.2024
	(Unaudited)					Audited	(Unaudited)					Audited
Total Income	34,618.34	33,385.05	43,631.98	103,981.38	123,673.89	166,162.34	34,647.45	33,385.35	43,632.88	104,011.09	123,676.78	166,230.30
Net Profit for the period (before tax and Exceptional items)	569.60	1,701.30	4,171.67	4,409.74	11,389.21	14,764.84	531.76	1,688.08	4,133.55	4,341.71	11,309.17	14,666.48
Net Profit for the period before tax (after Exceptional items)	569.60	694.97	4,171.67	3,403.41	11,389.21	14,764.84	531.76	681.76	4,133.55	3,335.38	11,309.17	14,666.48
Net Profit for the period after tax (after Exceptional items)	335.84	264.51	2,510.58	1,894.39	7,002.31	9,420.22	298.00	251.30	2,472.46	1,826.36	6,922.27	9,321.86
Total Comprehensive Income (Net of tax) for the period	335.84	264.51	2,510.58	1,894.39	7,002.31	9,379.13	298.00	251.30	2,472.46	1,826.36	6,922.27	9,280.77
Paid up Equity Share Capital (Face Value of Rs. 10/- Each)	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28
Reserves(excluding Revaluation Reserve as shown in the Balance Sheet of Previous year)				-	-	80,982.58				-	-	80,388.83
Earnings per Share (of Rs.10/-each) (not annualised) Basic & Diluted	0.74	0.58	5.55	4.19	15.48	20.74	0.66	0.56	5.47	4.04	15.30	20.50

1. The above results for the quarter and nine months ended 31st December 2024 have been prepared in accordance with Indian Accounting Standards ("Ind AS") prescribed under section 133 of the Companies Act 2013 ("the Act") read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India and the guidelines issued by SEBI . 2. The Audit Committee has reviewed the above results and later the Board of Directors approved the above results and its release in their meeting held on 12th February, 2025. 3. The above is an extract of the detailed format of the Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations 2015. The full format of the Unaudited Financial Results are available on the web sites of Bombay Stock Exchange Ltd (www.bseindia.com) and The National Stock Exchange of India Ltd (www.nseindia.com), and the Company's web site (www.nclind.com).

Hyderabad
12-02-2025

By Order of the Board
For **NCL Industries Limited**

K GAUTAM - Managing Director

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC | BISON PANEL Cement Bonded Particle Board | BISON Lam Pre-laminated Cement Particle Board | NCLdoor Fit it. Forget it.